## TELANGANA UNIVERSITY
## S.S.R. DEGREE COLLEGE, NIZAMABAD (C.C:5029)
## VI SEMESTER INTERNAL ASSESSMENT I EXAMINATIONS
## TELUGU QUESTION BANK

---

**I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించండి.**

1. 'నాటకం' దీనికి గల మరొక పేరు? (ఎ)
ఎ) రూపకం బి) సాహిత్య సి) నవల డి) కథానిక

2. దృశ్యకావ్యం అని దేనికి పేరు? (డి)
ఎ) కథలు బి) గేయాలు సి) పద్యం డి) నాటకం

3. ఏ ధాతువు నుండి నాటక పదం ఉద్భవించింది. (ఎ)
ఎ) నట బి) కథ్ సి) కళ డి) ఎ & బి

4. నాటకం యొక్క ప్రధాన లక్షణం (సి)
ఎ) నాట్య బి) అభినయం సి) ప్రదర్శన డి) నాంది

5. నాటకంలో ఎన్ని అంకాలు (బి)
ఎ) 2-4 బి) 5-10 సి) 3-2 డి) 6-8

6. కన్యాశుల్కం నాటకం రచించినవారు (ఎ)
ఎ) గురజాడ అప్పారావు బి) శ్రీశ్రీ సి) సి.నారాయణ రెడ్డి డి) పోతన

7. 'కన్యాశుల్కం' కథలో విలక్షణమైన పాత్ర (బి)
ఎ) సౌజన్యారావు బి) గిరీశం సి) రామప్ప పంతులు డి) పోతన

8. తెలంగాణ ఏ నాటకాలకు సుప్రసిద్ధి? (సి)
ఎ) సాంఘీక నాటకాలకు బి) పాశ్చాత్య నాటకాలకు సి) యక్షగాన నాటకాలకు డి) విషాదాంత నాటకాలకు

9. 'నవల' అనే శబ్దం దేని నుంచి వచ్చింది? (ఎ)
ఎ) ఆంగ్లంలోని 'నావెల్' బి) ప్రబంధం సి) వచన సాహిత్యం డి) ఉర్దూ సాహిత్యం

10. Novella అనే పదం నుంచి నవల అనే పేరు వచ్చింది. (సి)
ఎ) తెలుగు పదం బి) ఆంగ్లపదం సి) ఇటలీపదం డి)ఉర్దూపదం

11. ఆళ్వారు స్వామి జైలులో ఉండగా చేసిన నవల? (ఎ)
ఎ) ప్రజల మనిషి బి) మట్టి మనిషి సి) రైతు డి) గంగు

12. కంఠీరవం ముఖ్యపాత్ర గల నవల ఏది? (డి)
ఎ) గిర్దావర్ బి) జాతర సి) గంగు డి) ప్రజల మనిషి

13. వార్తను ఇంగ్లీషులో ఏమి అంటారు. (బి)
ఎ) Story బి) News సి) Essay డి) Poem

14. అనుభవం ఉన్న సంపాదకుడు తన పత్రికలో ప్రచురించడానికి ఎంచుకున్న సమాచారం వార్త అవుతుంది అని అన్నవారు (ఎ)
ఎ) బుష్ బి) శ్రీశ్రీ సి) బ్లేయర్ డి) నార్త్‌క్లిఫ్

15. వార్తలు ఎన్ని రకాలు (ఎ)
ఎ) రెండు బి) మూడు సి) ఐదు డి) పది

16. ఇంటర్వ్యూ అనేది ఏ రంగంలో కీలకమైన ప్రక్రియ (సి)
ఎ) కథ బి) టీవి సి) పత్రికా డి) రేడియో

17. అనువాద ప్రక్రియలో ఎన్ని దశలు ఉంటాయి. (సి)
ఎ) రెండు బి) ఒకటి సి) నాలుగు డి) మూడు

18. ఆంగ్లంలో అధ్యయనాన్ని ఏమని అంటారు (ఎ)
ఎ) Study బి) Report సి) Story డి) Poem

19. అధ్యయనం వల్ల ఏమి పెరుగుతుంది (బి)
ఎ) జీవితం బి) మేధస్సు సి) భాష డి) ఆలోచన

20. కథానిక అనేది ఏ ప్రక్రియ (ఎ)

ఎ) వచన బి) జానపద సి) గేయం డి) పద్యం

**II. ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1. నటులు ప్రదర్శిస్తారు కాబట్టి దీనిని నాటకం అంటారు.
2. వేదిక మీద ప్రదర్శన జరుగుతుంది కాబట్టి దీన్ని దృశ్యం అన్నారు.
3. రూపాలను నటులు ఆరోపించుకుంటారు కాబట్టి దీన్ని రూపకం అని పిలుస్తారు.
4. భరతుడు ఆంగికాభినయోపేతమైనది నాట్యమని నాట్య శాస్త్రంలో చెప్పారు.
5. నాటకంలో నాంది దేవతాస్తుతికి సంబంధించింది.
6. నాటకం మొదటి నుంచి ముగించే వరకు భిన్నమైన అనుభూతులు ప్రేక్షకులు అనుభవించాలి.
7. కథను బట్టి నాటకాలను పౌరాణికాలు, చరిత్రకాలు, సాంఘికాలు అని విభజించవచ్చు.
8. నాటకాన్ని సార్వకాలికం అంటారు.
9. మనకు దొరికే నాటకం 1909లో ప్రచురింపబడిన రెండవ కూర్పు.
10. కన్యాశుల్కమంటే వరుడు వివాహ సందర్భంగా వధువు తల్లిదండ్రులకు ఇచ్చే సొమ్ము.
11. 1892లోని ఇది విజయనగరంలో ప్రదర్శింపబడింది.
12. అగ్నిహోత్రావధానుల పెద్ద కూతురు బుచ్చెమ్మ
13. నాటకంలో సంభాషణలు ముఖ్యమయినవి.
14. వచన రచనల విస్తృతికి నవల ఎంతో సహాయపడింది.
15. వట్టికోట ఆళ్వారుస్వామి 1952లో ప్రజల మనిషి నవలను రచించాడు.
16. కాశీభట్ల బ్రహ్మయశాస్త్రి తొలి నవలగా రాజశేఖర చరిత్ర నే అంగీకరించాడు.
17. 1930-1935 మధ్య తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పరిస్థితులు ఈ నవలలో చిత్రింపబడ్డాయి.
18. కథానిక ఆధునిక వచన సాహిత్య ప్రక్రియ.
19. కథానిక 20వ శతాబ్దికి చెందిందిగా చెప్పుకోవచ్చు.
20. పొట్లపల్లి రామారావు కథ ఆధారంగా కథానిక లక్షణాలు తెలుపుతుంది.

**II. క్రింది ఏకవాక్య ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. ప్రజల మనిషి నవలలో ఏ చరిత్రను తెలియజేస్తుంది?

జ: ఒక ప్రాంతంలోని ప్రజల జీవన పోరాటాలను.

2. పొట్లపల్లి రామారావు రాసిన కథానిక?

జ: ఊరు - అడవి

3. తెలుగు విశ్వవిద్యాలయం ఎప్పుడు ప్రచురించింది?

జ: 2012లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా

4. 'ప్రజల మనిషి' నవల ఏ గ్రామంలో జరిగిన కథ?

జ: నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలుకా సమీపంలోని "దిమ్మగూడెం" అనే గ్రామంలో జరిగిన కథ.

5. 'నవల' అనగా ఏమిటి ?

జ: కల్పనలతో కూడిన ఒక సుదీర్ఘమైన ఊహానిర్మిత కథ

6. కథను మొదలు పెట్టడాన్ని ఏమంటారు?

జ: ఎత్తుగడ

7. జీవిత చరిత్రను ఇంగ్లీషులో ఏమంటారు?

జ: బయోగ్రఫీ

8. కథానిక దేని నుండి పుట్టిందో అర్థాలు ఏవి ?

జ: కథానిక పదం కథ్ అనే ధాతువు నుంచి పుట్టింది. దీనికి చెప్పుట, మాట్లాడుట, సంభాషించుట అనే అర్థాలున్నాయి.

9. ఇతివృత్తం అంటే ఏమిటి ?

జ: కథను ఏ విధంగా చెప్పాలో రచయిత ప్రణాళిక వేసుకుంటే దాన్ని ఇతివృత్తం అంటారు.

10. కన్యాశుల్కం నాటకం గురించి శ్రీశ్రీ ఏమన్నారు?

జ: కన్యాశుల్కం నాటకం జీవితమంత విశాలమయింది. జీవితంలో ఉన్నవన్నీ కన్యాశుల్కంలో ఉన్నాయి.